# నల్ల పొన్ను

## భీమరాజు వెంకటరమణ



**"ఉప్మా చేస్తే నువ్వే చెయ్యాలోయ్! అంత రుచిగా ఎలా చేస్తావో ఏమిటో! నీతో పోటీ పడగలిగేవాళ్ళు ఈ కాలనీలోనే ఎవరూ లేరనుకుంటా! రియల్లీ యు ఆర్ గ్రేట్! నల్ల పొన్ను! నీవు నా భార్యగా దొరకటం నిజంగా నా అదృష్టం", అన్న మాధవన్ మాటలకు భార్య జయ ఆలోచనలో పడింది. "హడావిడిగా చేసి పడేసిన బోడి ఉప్మాని అంతగా మెచ్చుకొని నన్ను దువ్వుతున్నాడంటే ఈరోజు ఏదో ఉపద్రవం తెచ్చిపెట్టబోతున్నాడన్నమాట!" అనుకున్నది.**

"ఏమిటి సంగతి? ప్రొద్దున్నే నన్ను మోసేస్తున్నారు? ఎవరిని ఆహ్వానించారేమిటి ఇంటికి? మీ అమ్మా నాన్ననా, అక్కా, చెల్లెల్నా లేక మీ వేలువిడిచిన మేనమామనా?" అడిగింది కాస్త మూతి వంకరగా పెట్టి.

"అదేమిటి జయా డార్లింగ్! అలా అంటావు? నీ వంట బాగుంటే మెచ్చుకోవడం కూడా తప్పేనా?" గోముగా అడిగాడు మాధవన్.

"అయితే ఎవరు రావడం లేదన్నమాట! హమ్మయ్య! అనవసరంగా మిమ్మల్ని అనుమానించానండి! సారీ! అన్నది కాస్త సంతోషం కనబరుస్తూ.

కథ

"అయ్యో ఇంత మాత్రానికి సారి ఎందుకు? కాకపోతే నా చిన్ననాటి స్నేహితుడు సౌందర రాజన్ అని" అని అంటుండగా "ఓహో! ఇంటికి భోజనానికి పిలిచారా! ఆయనతోపాటు శివాజీ గణేశన్ కూడా రావడంలేదా?" అడిగింది అతని కళ్ళలోకి గుచ్చి గుచ్చి చూస్తూ.

"అదుగో అలా చూడటం అన్యాయం జయా! మర్చిపోయావా? మనం క్రొత్తగా కాపురం పెట్టినప్పుడు చేసుకున్న ఒప్పందం? మీ వాళ్ళు మా వాళ్ళు ఎవరు మన ఇంటికి వచ్చినా మంచిగా మర్యాదలు చేసి ఆతిథ్యం ఇచ్చి పంపాలని? అన్నాడు కాస్త ప్రేమ వొలకబోస్తూ.

"గుర్తుందండీ! అందుకేగా సంవత్సరం నుండి ఈ తమిళనాడుకు చెందిన మీ బంధువులు, స్నేహితులు క్యూ కట్టి వస్తున్నా ఓపికతో వండి పెడుతున్నా, అయినా! మీకు తెలియని కుటుంబం అంటూ ఉన్నదా ఈ రాష్ట్రంలో" అన్నది వెటకారంగా.

"నువ్వెప్పుడూ ఇంతే! భలేగా జోక్స్ వేస్తావు, అయినా మీ వాళ్ళు మనింటికి రాకపోతే నేనేం చేసేది చెప్పు? ఒకసారి వచ్చి చూడమను! నేను ఎలా మర్యాదలు చేసి మెప్పిస్తానో నీకే తెలుస్తుంది, అంటూ వాచి చూసుకొని "మా ఫ్రెండ్ వచ్చే టైమ్ అయింది, రైల్వే స్టేషన్‌కి వెళ్ళి వాడిని తీసుకవస్తా, మధ్యాహ్నాం నువ్వు మాంచి లంచ్ ఏర్పాటు చెయ్యాలి మరి! అంటూ విజిల్ వేసుకుంటూ వెళ్ళిపోయాడు.

"అయితే ఈ ఆదివారం కూడా ప్రజాసేవే అన్నమాట! గోవిందా! గోవింద" అనుకుంటూ సోఫాలో కూలబడింది జయ.

అప్పట్లో ఈ మాధవన్ కూడా రాధాకళ్యాణం సినిమాలో పాల్కాట్ మాధవన్‌లా అమాయకంగా ఉండేవాడు. మా సాఫ్ట్‌వేర్ కంపెనీకి ప్రాజెక్ట్ మేనేజర్‌గా హైదరాబాదు వచ్చాడు, తక్కువగా, సరదాగా మాట్లాడేవాడు, ఒకరిద్దరితో తప్ప ఎక్కువ స్నేహితులు ఉండేవారు కాదు, అలా తక్కువమంది స్నేహితులతో మెలగటం నాకెంతో నచ్చేది, చిన్నగా దగ్గరయ్యాడు, పరిచయం ప్రేమగా మారింది, తమిళ అబ్బాయని అమ్మా నాన్నా అభ్యంతరం పెట్టినా అలిగి వాళ్ళను ఒప్పించాను, పెళ్ళయిన మూడు నెలలకే ఆయనకు చెన్నైలో మరో కంపెనీలో ఇంకా మంచి ఉద్యోగం రావడం, నేనూ నా ఉద్యోగం చెన్నైకి బదిలీ చేయించుకోవడం అంతా త్వరత్వరగా జరిగిపోయింది.

చెన్నై వచ్చి కొత్త కాపురం పెట్టినప్పటి నుంచి ఆయన అసలు స్వభావం అర్థం అవటం మొదలయింది. యల్ కేజీ నుండి ఇంజనీరింగ్ వరకూ తనతో చదువుకున్నవారందరితో స్నేహం కొనసాగిస్తున్నాడేమో అన్నట్లుగా ఉంది, ఇక బంధువుల విషయానికొస్తే వాళ్ళు లేని ఊరు ఈ తమిళనాడులోనే లేదు, ఆదివారం వస్తే చాలు దాడి మొదలు, "నల్ల పొన్ను" "నల్ల పొన్ను" అంటూ నన్ను పొగిడి నా వెన్ను విరిగేలా వంటలు చేయిస్తున్నాడు, అయినా! జనాన్ని ఇంటికి పిలిచి సంతర్పణలు చెయ్యటం అంటే ఎందుకో ఈయనకు ఇంత సరదా! అత్త మామలు కోయంబత్తూరులో ఉంటారు, మామయ్యగారికి అక్కడ ఉద్యోగం, వాళ్ళు ఎప్పుడోగానీ రారు, వాళ్ళకు చాకిరీ చేసిపెట్టినా కనీసం అత్తమామలకు సేవ చేసాననే మంచి పేరయినా దక్కేది.

ఇరువైపుల వాళ్ళని ఆదరించాలి ఆతిథ్యం ఇవ్వాలి అంటే నా భర్త ఎంత విశాల హృదయుడో అని పొంగిపోయాను, వాస్తవానికి వచ్చేసరికి మా వాళ్ళు ఎవరూ హైదరాబాదు నుండి వచ్చింది లేదు, ఈ సంవత్సర కాలంలో అమ్మా నాన్నా ఒక్కసారి మాత్రమే వచ్చి వెళ్లారు.

ఇక్కడి పరివారానికి మాత్రం అడ్డూ అదుపూ లేదు, వచ్చే జనం పోయే జనం, తమిళనాడులోని పుణ్యక్షేత్రాల జాబితాలో మా ఇల్లు కూడా చేరిపోయింది, ఇంత తాకిడి ఉంటుంది అని అతనికి తెలుసు కాబట్టే ఒప్పందం అనే మాటతో నన్ను కట్టిపడేసాడు, లేకుంటే ఇంటికి వచ్చిన వాళ్ళను ఎలాగూ మర్యాదగానే చూసుకోమా? మొత్తానికి తన మేనేజ్‌మెంట్ స్కిల్స్ చూపించాడు, నాకు మాత్రం అవకాశం దొరక్కపోతుందా?" అనుకుంటూ గతాన్ని ఎప్పటిలాగా మరొకసారి నెమరు వేసుకుంటుండగా ఫోను మ్రోగింది.

"అక్కా! బాగున్నావా?" తమ్ముడు రవి స్వరం. "బావున్నారా!

అమ్మా నాన్నా ఎలా ఉన్నారు? నీ చదువు ఎలా సాగుతున్నది?" అడిగింది. "ఎవ్విరీథింగ్ ఫైన్ అక్కా!" అన్నాడు.


"ఒరేయ్ రవి! నువ్వొన్నా ఒక్కసారి చెన్నై రారా! వచ్చి ఒక నెలరోజులు ఉండి మీ బావగార్ని అది చూపించు ఇది చూపించు, సినిమాలు, రెస్టారెంట్లకి తీసుకెళ్ళు అని సతాయించరా! నా కసి కాస్తయినా తీరుతుంది" అన్నది.

"నీ బాధ నాకు అర్థం అయింది అక్కా! ఈ విషయం ఇప్పటికి చాలాసార్లు చెప్పావుగా, ప్రస్తుతం నాకు కుదరదే" అన్నాడు, "రేయ్! నీక్కూడా నా కాపురం అంటే ఎగతాళి అయిపోయిందిరా! ఇక్కడకు వచ్చినప్పుడు చెబుతా నీ పని" అంటుండగా "ఇదుగో అమ్మకి ఫోన్ ఇస్తున్నా" అని ఆమెకు ఫోన్ ఇచ్చి "హమ్మయ్య!" అని అక్కడనుండి జారుకున్నాడు.

"ఏమ్మా జయా బావున్నావా! నీకు ఒక విషయం చెప్పాలని ఫోన్ చెయ్యమన్నాను, ఉగాదికి నువ్వు అల్లుడుగారు తప్పక రావాలి, మీ నాన్నగారు కూడా మాట్లాడతారుట, అల్లుడుగారు ఉన్నారా ఇంట్లో?" అడిగింది.

"ఓసి నా పిచ్చి తల్లీ! అంత భాగ్యం నాకెక్కడిదే! ఇక్కడ నేను ఒక హాస్టలులాంటి సంసారం నడపడంలో వంటలక్కలాగా బాగా బిజీ, నీ ఉగాది సంగతి దేముడెరుగు, కొంచెం అటు ఇటూ అదే సమయంలో తమిళ ఉగాది వస్తుంది, వాళ్ళ అమ్మా నాన్నతో పాటు బావలు, సోదరీమణులు కూడా వస్తారుట, మేము హైదరాబాదు రావడం కుదరదని నాకెప్పుడో అర్థమయింది, పోనీ మీరందరు మా ఉగాదికి ఇక్కడికి రాకూడదు?" అడిగింది.

"బాగుందే నీ వరస! మేము మిమ్మల్ని రమ్మంటే నువ్వు మమ్మల్ని రమ్మంటావా? నీకు తెలుసుగా మీ నాన్న



భోజనం చేసాక "నీంగళ్ సాఫ్ట్‌వేరిల్ మట్టుమిల్లామల్ సమయలిలుం ఇంజనీయరామ్" అన్నాడు సౌందరరాజన్. తమిళం కాస్త కాస్త అర్థం అవుతుంది కానీ మాట్లాడలేదు జయ, 'థాంక్స్' అన్నది, "చూసావా! నిన్ను ఎలా పొగుడుతున్నాడో! నువ్వు సాఫ్ట్‌వేర్‌లోనే కాదు వంటలో కూడా ఇంజనీరువట. అందుకే తమిళ్ త్వరగా నేర్చుకోమన్నాను!" అన్నాడు మాధవన్.

ఎంత బిజీనో! ఆయనకు సెలవు దొరకటం కష్టం, రవి కాలేజీకి పోకపోతే క్లాసులు పోతాయి. మరొకసారి చూద్దాంలే!" అన్నది.

"మిమ్మల్ని అడగటం నాదే బుద్ధితక్కువ! సరే! ఆయన వచ్చే టైమ్ అయింది, పనుంది, ఫోన్ పెట్టేస్తున్నా! నాన్నని అడిగానని చెప్పు" అంటూ ఫోన్ కట్ చేసి వంటింట్లోకి నడిచింది జయ.

కాసేపటికి తన స్నేహితుడు సౌందర్ రాజన్‌ను వెంటబెట్టుకొని వచ్చాడు మాధవన్. "ఈమె నా భార్య జయ" అని పరిచయం చేసాడు, ఆయన జయతో "వణక్కం" అన్నాడు, జయ ప్రతి నమస్కారం చేసింది.

మధ్యాహ్నం స్నేహితులిద్దరికీ భోజనాలు ఏర్పాటు చేసింది జయ. ప్రతి పదార్థం బాగుందని లొట్టలేస్తూ తిన్నాడు సౌందర్ రాజన్, అది చూసి మాధవన్ ఎంతో సంతోషపడిపోయాడు. అతనికి కావలసింది అదే.

భోజనం చేసాక "నీంగళ్ సాఫ్ట్‌వేరిల్ మట్టుమిల్లామల్ సమయలిలుం ఇంజనీయరామ్" అన్నాడు సౌందరరాజన్. తమిళం కాస్త కాస్త అర్థం అవుతుంది కానీ మాట్లాడలేదు జయ, 'థాంక్స్' అన్నది, "చూసావా! నిన్ను ఎలా పొగుడుతున్నాడో! నువ్వు సాఫ్ట్‌వేర్‌లోనే కాదు వంటలో కూడా ఇంజనీరువట. అందుకే తమిళ్ త్వరగా నేర్చుకోమన్నాను! నేను చూడు ఒక సంవత్సరంలోనే మీ తెలుగు నేర్చుకున్నాను" అంటూ "ఇంద తడవై ఉన్నోడు మణైవీయైయుం కూటికొండు వరవుం" అన్నాడు స్నేహితునితో మాధవన్.

"ఈసారి నీ భార్యని కూడా తీసుకొని రమ్మని స్నేహితుడికి చెప్పటం అర్థం అయి మాధవన్‌వైపు రుసరుస చూసింది జయ.

సోమవారం ఉదయాన్నే సౌందరరాజన్ వెళ్ళిపోయాక జయ, మాధవన్ యధావిధిగా తయారై ఆఫీసుకు వెళ్ళిపోయారు.


యాంత్రికంగా అయిదు రోజులు గడిచాక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వీకెండ్ వచ్చేసింది. "శుక్రవారం కాస్త ముందే ఇంటికొచ్చిన జయ నీరసంగా సోఫాలో కూర్చొని "రేపంతా రెస్ట్ తీసుకొని ఎల్లుండి ఆదివారం ఎటైనా అవుట్‌డోర్ తిరిగిరావటానికి ఆయన్ని ఒప్పించాలి" అనుకుని మాధవన్ కోసం మంచి కాఫీ పెట్టి ఎదురుచూస్తున్నది.

అంతలోనే వచ్చేసాడు మాధవన్, చాలా ఉత్సాహంగా "జయా నీకో గుడ్ న్యూస్! మా హైస్కూలు లెక్కల మాస్టారు గోపాల అయ్యర్‌గారు అనుకోకుండా కలిసారు, ఆయనకు నేనంటే ఎంత ఇష్టమనుకున్నావ్? కోయంబత్తూరులో మా ఇంటిప్రక్కనే ఉండేవారు, కొన్నేళ్ళుగా అమెరికాలో వాళ్ళ కొడుకుదగ్గర ఉండి ఈ మధ్యే వచ్చారుట, లెక్కల్లో ఎప్పుడూ నేను క్లాస్‌ఫస్ట్ ఉండటానికి కారణం ఆయన ఇచ్చిన ట్రైనింగే తెలుసా? అసలు ఈరోజు ఈ పొజిషన్‌లో ఉన్నానంటే ఆయన వేసిన ఫౌండేషన్ అనే చెప్పాలి, మాస్టారిని చాలా సంవత్సరాల తరువాత చూడటం నాకు చాలా సంతోషంగా ఉంది, అన్నట్లు జయ! ఆదివారం మాస్టారిని లంచ్‌కి పిలిచాను, ఆయనకు వంకాయ కూరంటే బాగా ఇష్టం, అల్లం పచ్చడి కూడా, నీవు ఎలా చేస్తావో ఏమో!

425/- లింగవర్ధక యంత్రం
బంపర్ ఆఫర్

దీనిని ఉపయోగించడం వలన మీ అంగమును 2 నుండి 3 అంగుళాలు పొడవు, లావు చేయవచ్చు, పరిమితమైన స్టాకు మాత్రమే. దీనితోపాటు శీఘ్రస్ఖలనం, నపుంసకత, జడత్వము మొదలైన రోగములకు సంబంధించి 60 రోజులకు సరిపడు మందు ఉచితంగా తెప్పించు కొనగలరు.

ADDRESS : RACHANA AUSHADHALAYA,
POST- KATRI SARAI (GAYA)
PIN - 805105
(M) - 09430557285 / 09801212821




భోజనము అదిరిపోవాలి,గురువుగారికి సేవ చేసుకొనే భాగ్యం దొరికింది" అంటూ జయ బుగ్గమీద చిటికవేసి లోపలికి వెళ్ళిపోయాడు.

జయ సోఫాలో విగ్రహంలా కూర్చుండిపోయింది, ఆమె అంతరంగంలో మాత్రం ఆవేదన, ఆక్రోశం లాంటి భావాలు సుడులు తిరుగుతున్నాయి. చూడబోతే కొంత కాలానికి ఉద్యోగం కూడా మానేసి పూర్తిస్థాయి వంటమనిషి పాత్ర పోషించవలసి వచ్చేట్లున్నది, "ఇక ఈ దుష్కృతికి నిష్కృతి లేదా?, తమిళనాడు అంతా నా మీద పగబట్టిందా?, నేను వంటింట్లోనే ఆవిరిగా మారి కిటికిలో నుంచి వెళ్ళి అనంతంలో కలిసిపోవడమేనా మిగిలింది? అనుకుంటుండగా ఎదురుగా వెంకటేశ్వరస్వామి ఫొటో కనపడింది.

"స్వామీ! ఏడుకొండలవాడా వెంకటరమణా! ఈ తెలుగింటి ఆడపిల్ల పరాయి రాష్ట్రంలో అవస్థ పడుతుంటే చూస్తూ ఊరుకున్నావేమిటి స్వామీ! అవునులే! నీకు తమిళ ప్రజలు కూడా బాగా దగ్గరవాళ్ళే కదా! అయినా న్యాయంగా మాట్లాడితే జియోగ్రఫికల్‌గా నువ్వు ఉన్నది మా తెలుగు రాష్ట్రంలోనే కదా! అంటే ముందుగా నువ్వు మాకేగా దేముడివి. ఇలా పట్టించుకోకుండా ఎంతకాలం ఉంటావు? ఆమెలో ఆవేశం కట్టలు తెంచుకుంది, దేవుని పటంవైపు వేలు చూపిస్తూ, నేనే కనుక నీ నిజమైన భక్తురాలినైతే! మాధవన్ మీద నా ప్రేమ నిజమే అయితే! ఆతిథ్యం పేరుతో కనపడిన వాళ్ళనందరినీ ఆయన ఇంటికి పిలిచి నా శని, ఆదివారాలతో ఆడుకోవటం నిజంగా అన్యాయం అని నీకు అనిపిస్తే! వెంఠనే నీ మహిమ చూపించు! అని పూనకం వచ్చినదానిలా ఊగిపోతూ మనసులో అనుకున్నది.

వెంటనే తను ఉన్న రూములో నుండి బయటకు చూస్తూ మాధవ్ "జయా! మా మాష్టారు గోపాలఅయ్యర్ ఫోన్ చేసారు, ఆయన ఏదో ముఖ్యమైన పనిమీద ముంబయి వెళుతున్నారుట! తరువాత ఎప్పుడైనా వస్తానని చెప్పారు" అని చెప్పి లోపలికి వెళ్ళిపోయాడు.

జయకి ఆనందం ఆశ్చర్యం కలిగాయి. అయితే ఈ శని, ఆదివారాలు నావేనన్నమాట!" అనుకుంటుండగా లాండ్‌లైన్ ఫోన్ మ్రోగింది. తమ్ముడు రవి ఫోనులో "అక్కా! నీకొక గుడ్ న్యూస్! మన ఖమ్మం వెంకటేశ్వరరావు బాబాయివాళ్ళు, గుంటూరు తిరుమలరావు మామయ్యవాళ్ళు, ఏలూరు శ్రీనివాసరావు అంకుల్ వాళ్ళు, వాళ్ళ స్నేహితులు మొత్తం ఏడు ఫామిలీలు అంటే దాదాపు యాభైమంది మినీ బస్సులో రేపు శనివారం తిరుపతి వెళ్ళి అటునుంచి ఆదివారం చెన్నై మీ దగ్గరకు వస్తారుట, బావని వాళ్ళకు బీచ్, అడయారు మర్రిచెట్టు, మహాబలిపురం, వీలైతే కంచి, మధురై, ఇంకా వీలైతే కన్యాకుమారి దగ్గరుండి చూపించమంటున్నారు, ఆదివారం ఉదయానికల్లా చెన్నై చేరుకుంటారుట" అన్నాడు.

జయకి మతిపోయేంత ఆనందం కలిగింది, రెండు చేతులు దేవుని పటంవైపు చాపి పారవశ్యంతో "కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు, కొండలంత వరములు గుప్పెడు వాడు" అంటూ ఊగుతూ పాడటం మొదలు పెట్టింది.

కాసేపటికి మాధవన్ హాల్లోకి వచ్చాడు. అతనికి దగ్గరగా వచ్చి జయ అతని చొక్కా గుండీలు, కాలరు సవరిస్తూ "ఏమండీ! ఇవాళ మీరు నాకు చాలా అందంగా కనబడుతున్నారు. మనపెళ్ళి ముందునాటి మాధవన్ గుర్తుకొస్తున్నాడు, మీరు నాకు భర్తగా దొరకటం నా అదృష్టం" అంది. ఈసారి మాధవ్ ఆలోచనలో పడ్డాడు.

"ఏమిటి? ఇవాళ ఈమె వింత ప్రవర్తన? నన్ను ఇబ్బందిలో పెట్టే పథకం ఏదైనా వేస్తున్నదా? నోనో అలాంటిదేమీ అయి ఉండదు! బహుశా మా మాష్టారుగారు రావడం లేదన్నందుకు వంటపని తప్పిందని ఆనందం అయిఉంటుంది", అని మనసులో అనుకుని, ఆమె భుజంమీద చెయ్యి వేసి "ఏమిటి? ఇవాళ రాణిగారు చాలా సంతోషంగా ఉన్నారు? విషయం తెలుసుకోవచ్చా?" అడిగాడు కాస్త ప్రేమగా.

అంతకన్నా ఎక్కువ ప్రేమ వొలకబోస్తూ జయ "మా వాళ్ళెవరైనా వస్తే వాళ్ళకి మీరు అన్నీ దగ్గరుండి చూపించి సంతోషపరుస్తారా?" అడిగింది. "అదేమిటోయ్! అది వేరే అడగాలా? కొండమీది కోతినైనా తెచ్చి వాళ్ళను సంతోషపెట్టనూ!" అన్నాడు కాస్త ఫోజు కొడుతూ. "మరైతే ఒక వారం సెలవు పెట్టరూ?" అడిగింది, "వారమా ఎందుకు?" అర్థం కానట్లు అడిగాడు, వాళ్ళ బంధుజనం ప్రోగ్రాం, కోరికలు మొత్తం పూసగుచ్చినట్లు చెప్పింది జయ.

మాధవన్ గొంతులో వెలక్కాయ పడినట్లయింది. వెంటనే టీపాయ్ మీద ఉన్న గ్లాసులోని నీళ్ళు గడగడ త్రాగేసాడు. విజయగర్వం లోపల ఉక్కిరిబిక్కి చేస్తున్నా పైకి అమాయకంగా ముఖం పెట్టి మాధవన్‌వైపు చూస్తున్నది జయ.

ఆదివారం తెల్లవారడమే ఆలస్యం జయ పరివారం ఏదో దేశానికి క్రికెట్ ఆడటానికి వెళ్ళి మైదానంలోకి అడుగు పెడుతున్న ఆటగాళ్ళలా మినీబస్సు దిగి ఒక్కొక్కరిగా ఇంట్లోకి ప్రవేశించారు. ఏదో పెద్ద మీటింగ్‌కి వచ్చి కూర్చున్నట్లు హాలు నిండిన ఆ జనాన్ని

**మాధవన్ హాల్లోకి వచ్చాడు. అతనికి దగ్గరగా వచ్చి జయ అతని చొక్కా గుండీలు, కాలరు సవరిస్తూ "ఏమండీ! ఇవాళ మీరు నాకు చాలా అందంగా కనబడుతున్నారు. మనపెళ్ళి ముందునాటి మాధవన్ గుర్తుకొస్తున్నాడు, మీరు నాకు భర్తగా దొరకటం నా అదృష్టం" అంది.**



చూడగానే మాధవన్‌కి సగం నీరసం వచ్చింది.

ఇక అతి కష్టంమీద వారం రోజులు సెలవు తీసుకొని ఒక పూర్తిస్థాయి గైడుగా మారిపోయి వాళ్లకు అన్నీ చూపించి, అన్ని గొంతెమ్మ కోరికలు తీర్చి, వాళ్ళ దగ్గర "జయ వాళ్ళాయన తను పనిచేసే కంపెనీలోనివారికే కాదు టూరిస్టులకు కూడా దగ్గరుండి అన్నీ చూపించగలిగే మంచి టీం లీడర్" అని కితాబు పొంది, ఎట్టకేలకు వాళ్ళకు ఏడో రోజు వీడ్కోలు పలికి పంపించేసరికి పూర్తిగా నీరసం వచ్చింది. జయ ఇంత కాలంగా పడ్డ హైరానా మాధవన్ ఒకేసారి పడ్డట్లయింది.

ఆరోజు రాత్రి భార్య ప్రక్కన వచ్చి కూర్చొని మాధవన్ "జయా డార్లింగ్! నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడుదామని వచ్చా! మనం క్రొత్త కాపురం పెట్టినప్పుడి ఒప్పందం సంబంధించి మన ఇద్దరికీ ఆమోదయోగ్యమైన కొన్ని సవరణలు చేస్తే ఎలా ఉంటుందంటావు?" అని అడిగాడు.

విషయం అర్థమైన జయ మనసులో "తిరుపతి వెంకటరమణా!" రియల్లీ హేట్సాఫ్ టు యూ స్వామీ!" అనుకున్నది. ●